నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్

మంగళవారం 21 నవంబర్ 2023 | MANCHERIAL | పేజీలు : 12
TUESDAY, NOVEMBER 21, 2023 | KUMURAM BHEEM ASIFABAD | PAGES


# కరెంట్‌పై కాంగ్రెస్‌ది కుట్రే

.. మధ్యపేజీలో

- 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుమంటున్నరు .. మరి డబ్బులు ఎవ్వడియ్యాలె?
- మాపై ఎందుకింత కక్ష..
- కాంగ్రెస్ నేతల తీరుపై అన్నదాతల ఆగ్రహం
- 24 గంటల కరెంటిచ్చే బీఆర్‌ఎస్‌నే గెలిపించుకుంట మంటున్న భూమి పుత్రులు




'కాంగ్రెసోళ్లు ఎట్లైనా ఎన్నికల్లో గెలవాలని 24 గంటల కరెంట్‌పై కుట్రలు చేస్తున్నరు. తప్పుడు హామీలు ఇస్తున్నరు. ఎవుసానికి మూడు గంటలు కరంట్ చాలంటున్నరు. గట్లయితే పంట ఎట్లా తీసుడో చెప్పాలె. గట్టిగ మాట్లాడితే.. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టమంటున్నరు. రైతులు గంత పెద్ద మోటర్లు వాడుతరా..? వాడితే ఇప్పుడు పెట్టిన ట్రాన్స్‌ఫార్మర్లు ఉంటయా..? పైపులైన్లు సరిపోతయా? గా ఖర్చులన్నీ ఎవ్వడియ్యాలె. నెల రోజుల్లోనే మూడు మాటలు మాట్లాడిన్రు. నిజానికి ఇప్పుడు మాకు కావాల్సినంత కరెంటు ఉంది. రంది లేకుంట ఎవుసం చేసుకుంటున్నం. నాటి బాధలన్నీ మర్చిపోయి సంతోషంగా ఉన్నం. మీ పాలన వద్దని బండకేసి కొట్టిన కూడా బుద్ధిరాలె. ఇప్పుడు మళ్లచ్చి పూటకో మాట మాట్లాడి మా బతుకులు ఆగం జేయాలని చూస్తున్రు.' అని రైతులు హస్తం పార్టీపై మండిపడుతున్నారు. మళ్లోసారి నమ్మి మోసపోయే ప్రసక్తే లేదని, మా బతుకులకు భరోసా ఇచ్చిన బీఆర్‌ఎస్ సర్కారునే మళ్లీ గెలిపించుకుంటామని స్పష్టం చేస్తున్నారు.

**- మంచిర్యాల ప్రతినిధి/కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ)**



### 10 హెచ్‌పీల మోటర్లు కొనుడెట్లా

కాంగ్రెసోళ్లు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోమని చెబుతున్నరు. రూ. లక్షన్నర దాకా ఖర్చయితయి. అవ్వి ఎవ్వరిస్తరు. మా ప్రాంతంలో భూగర్భ జలాలు అంతంతే. అంతపెద్ద మోటర్లతో గంట నడిపిస్తే బావులన్నీ ఖాళీ అవుతాయి. మా పంట పూర్తిగా తడ్వదు. అట్లనే 3 గంటల కరెంట్ చాలంటున్నరు. మూడు గంటలతో రెండు మడులు అయినా పారుతయా. కాంగ్రెసోళ్లు తెలిసీ.. తెల్వక మాట్లాడి ఇజ్జత్ తీసుకున్నరు. **- వెంకటేశ్, పెంచికల్‌పేట్ మండలం**



# ధరణి పోర్టల్‌ను తీసేస్తే.. దళారీ వ్యవస్థే..

## పాత పద్ధతి పునరావృతమైతే రైతన్నలకు అరిగోసే..

.. మధ్యపేజీలో

- పైరవీలు, లంచాలు, పట్వారీ వ్యవస్థ మళ్లీ పుట్టుకొస్తాయి..
- భూ సంస్కరణలను సమాధి చేయాలని చూస్తున్న కాంగ్రెస్
- రైతుతోపాటు, కౌలుదారులకు హక్కులు కల్పిస్తే అధోగతే..
- ధరణే బాగుందని నినదిస్తున్న కర్షకలోకం

దశాబ్దాల తరబడి భూ రికార్డుల గజి బిజి, గందరగోళానికి చరమగీతం పాడుతూ.. రైతన్నల శ్రేయస్సే లక్ష్యంగా.. భూ పరిపాలనలో కొత్త శకానికి నాంది పలుకుతూ.. యావత్ దేశానికే మార్గదర్శనంగా నిలుస్తూ.. అత్యంత పారదర్శకంగా, సులువుగా, వేగంగా భూ రిజిస్ట్రేషన్లు కావడానికి తీసుకొచ్చిన 'ధరణి' పోర్టల్‌ను ఎత్తేయడానికి కాంగ్రెసోళ్లు కుట్రలు పన్నుతున్నరు. మళ్లీ పాత పద్ధతైన పటేల్, పట్వారీ, దళారీ వ్యవస్థను తీసుకొస్తామని ప్రకటనలు చేస్తున్నరు. గతంలో భూ రిజిస్ట్రేషన్లు కావడానికి ఏండ్ల తరబడి తహసీల్దార్, రిజిస్ట్రేషన్ కార్యాలయాల చుట్టూ తిరిగినా పని అయ్యేది కాదు. చేయి తడపందే ఫైలు ముందుకు కదిలేది కాదు. ఒకరి పేరిట ఉన్న భూములను పట్టాదారుకు తెలియకుండా పలుకుబడి ఉన్న వ్యక్తుల పేరిట రిజిస్ట్రేషన్ చేసేవారు. ప్రస్తుతం రైతుతోపాటు కౌలుదారుకు కూడా హక్కులు కల్పిస్తామని కాంగ్రెసోళ్లు ప్రకటనలు చేయడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ తెచ్చిన ధరణే బాగుందని అన్నదాతలు ముక్తకంఠంతో నినదిస్తున్నారు.

**- మంచిర్యాల ప్రతినిధి/కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ)**



### కాంగ్రెస్ వద్దేవద్దు..

కాంగ్రెస్ పార్టీ నోటికొచ్చినట్లు మాట్లాడుతుంది. అధికారంలోకి రావడానికి ఏది పడితే అదే చెబుతుంది. ధరణిని తీసేస్త అంటున్నది. ధరణి రైతులకు ఎంతో మేలు చేస్తుంది. మీ సేవలో దరఖాస్తు పెట్టుకుంటే చాలు.. మరుసటి రోజే పని అయిపోతుంది. తహసీల్దార్ కార్యాలయంలో 15 నిమిషాల్లో పనిచేసి పెడుతున్నరు. కాంగ్రెస్ మాటలు నమ్మితే మళ్లీ పాత రోజులే వస్తయి. పట్వారీల చుట్టూ తిరుగాల్సి వస్తుంది. రైతులను కష్టాలకు గురిచేసే కాంగ్రెస్ మాకు వద్దే వద్దు.

**- తెలుగే శంకర్, ఎలుకపల్లి, పెంచికల్‌పేట్ మండలం**

# కారు.. హుషారు..

.. లోపలి పేజీల్లో

- ప్రచారంలో ఉత్సాహంగా దూసుకుపోతున్న గులాబీ దళం
- బీఆర్‌ఎస్ అభ్యర్థులకు బ్రహ్మరథం..



చెన్నూర్ రూరల్ : ప్రచారంలో నృత్యం చేస్తున్న చెన్నూర్ నియోజకవర్గ అభ్యర్థి, విప్ బాల్క సుమన్, నాయకులు



కెరమెరి : ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మికి ఘన స్వాగతం పలుకుతున్న మహిళలు